జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
సోమవారం 4 ఆగస్టు 2025 పేజీలు : 10



## గడపగడపకు బిజెపి మహా సంపర్క్ అభియాన్

2



# ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు
# అభినందనీయం....!

పేద ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). ఆదివారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఓజోన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సతీమణి మాధవితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు.



వార్త 4లో

## పిఎస్‌ను తనిఖీ చేసిన డిఎస్పి ప్రసన్నకుమార్

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
డ్రగ్స్ అమ్మిన,సేవించిన చట్టరీత్యా నేరం
సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు
సూర్యాపేట డిఎస్పి ప్రసన్న కుమార్



వార్త 2లో

## వైభవంగా శ్రావణ మాస బోనాలు



వార్త 4లో

## నాగార్జునసాగర్‌కు పోటెత్తిన పర్యాటకులు



2లో

రహదారిపై ట్రాఫిక్ అంతరాయం భారీగా నిలిచిపోయిన వాహనాలు
ట్రాఫిక్ అంతరాయాన్ని క్లియర్ చేసిన సాగర్ పోలీసులు
ప్రాజెక్టుకు నీళ్లు తగ్గడంతో గేట్లు మూసివేసిన అధికారులు
అసంతృప్తితో వెనుదిరిగిన పర్యాటకులు
పర్యాటకులు కృష్ణా నదిపై భారీగా లాంచి ప్రయాణం

# నాగార్జునసాగర్‌కు పోటెత్తిన పర్యాటకులు

### రహదారిపై ట్రాఫిక్ అంతరాయం భారీగానిలిచిపోయిన వాహనాలు

### ట్రాఫిక్ అంతరాయాన్ని క్లియర్ చేసిన సాగర్ పోలీసులు

### ప్రాజెక్టుకు నీళ్లు తగ్గడంతో గేట్లు మూసివేసిన అధికారులు

### అసంతృప్తి తో వెనుదిరిగిన పర్యాటకులు

### పర్యాటకులు కృష్ణా నదిపై భారీగా లాంచి ప్రయాణం



**నాగార్జునసాగర్ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)**

నాగార్జునసాగర్ లో కృష్ణానది అందాలను చూసి తిలకించేందుకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి ఆదివారం కావడంతో పర్యాటకులు భారీగా తరలివచ్చారు,ఈ సందర్భంగా సాగర్ పరిసరాలన్నీ పర్యాటకులతో కిటకిటలాడాయి.కృష్ణానది సోయగాలు చూసేందుకు వచ్చిన పర్యాటకులకు మాత్రం నిరాశ ఎదురైంది,ఆదివారం ఉదయం నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రమంగా నీరు తగ్గడంతో రేడియల్ క్రస్ట్ గేట్లను అధికారులు మూసివేశారు,ఐదు రోజుల నుంచి ప్రాజెక్టు



భారీగా కృష్ణమ్మ పరవళ్లు కొనసాగడంతో కృష్ణమ్మ పరవళ్ళను చూసేందుకు ఆదివారం పర్యాటకులు నాగార్జునసాగర్?కు భారీగా తరలివచ్చారు,సాగర్ కు వచ్చిన పర్యాటకులు అసంతృప్తితో ప్రాజెక్టు వద్ద నుండి వెనుతిరిగిన,సాగర్ లో ప్రధాన పర్యాటక కేంద్రాలను చూసి తిలకించారు,కృష్ణమ్మ ఒడిలో లాంచీ ప్రయాణం చేసి పర్యాటకులు వారి మధురమైన అనుభూతి పెంపొందారు, నాగార్జునసాగర్ డౌన్ పార్క్ నుంచి నాగార్జున కొండకు పర్యాటకులను తీసుకువెళ్లే తెలంగాణ టూరిజం శాఖ లాంచీలను ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. కృష్ణా నదిపై వెళ్లడం 45 నిమిషాలు రావడం 45 నిమిషాలు పాటు కృష్ణమ్మ ఒడిలో ప్రయాణం చేయడం పర్యాటకులకు మధుర అనుభూతిగా మిగిలింది,కృష్ణానది మధ్యలో నాగార్జునకొండపై మ్యూజియం



పర్యాటకులకు మరింత ఉల్లాసం ని నింపింది,ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక శాఖ అత్యంత వైభవంగా నిర్మించిన బుద్ధవనం ను పర్యాటకులు సందర్శిం చారు ,బుద్ధ వనంలో బుద్ధిని స్తూపం, పాదాలు,ధ్యాన మందిరం చూసి పర్యాటకులు సంబరపడ్డారు,ఇదే కాకుండా,ఎత్తిపోతల వాటర్ ఫాల్స్, అనుపువంటి,పర్యాట కేంద్రాల వద్ద టూరిస్టులు సందడి చేశారు,దీంతో ప్రధాన రహదారిలో ట్రాఫిక్ అంతరాయం కలిగింది, నాగార్జునసాగర్ సర్కిల్ సిఐ శ్రీను నాయక్, విజయపురి టౌన్ ఎస్ఐ ముత్తయ్య, మరియు సిబ్బందితో కలిసి ట్రాఫిక్ అంతరాయం లేకుండా పూర్తిగా నిర్మూలించారు,

## నాగార్జునసాగర్ ప్రాజెక్టు సమాచారం

శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం తగ్గడంతోసాగర్ రేడియల్ క్రస్ట్ గేట్లను ఆదివారం ఉదయం పూర్తిగా మూసివేశారు,ప్రాజెక్టుకు ఇన్ ఫ్లో 47592,క్యూసెక్కుల నీరు వస్తుంది, ఔట్‌ఫ్లో 47592 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతుంది,సాగర్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు,ప్రస్తుత నీటిమట్టం 586.00,అడుగులుగా ఉంది, నీటి నిల్వ సామర్థ్యం 312.0450 టీఎంసీలు కాగా,ప్రస్తుతం,నీటి నిల్వ సామర్థ్యం 300.3200 టీఎంసీలకు చేరుకుంది.సాగర్ నుంచి కుడి కాల్వ ద్వారా 8604 క్యూసెక్కులు,ఎడమ కాల్వ ద్వారా 8022 క్యూసెక్కులు,మెయిన్ పవర్ హౌస్ ద్వారా 28,867,క్యూసెక్కులు,ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,800 క్యూసెక్కులు,ల్ఎల్సీ నుంచి 300 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు.

# గడపగడపకు బిజెపి మహా సంపర్క్ అభియాన్

### మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్



**నల్గొండ ఆగస్ట్ 3(ప్రజా జ్యోతి)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నల్గొండ మండలం వెలుగుపల్లి గ్రామంలోనిఈ కార్యక్రమనికి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు.అనంతరం గడప గడపకు వెళ్లి ప్రజలతో ప్రత్యక్షంగా సమావేశమయ్యారు. బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు మద్దతుగా మిస్డ్ కాల్ ఇవ్వాలని ప్రజలను ప్రోత్సహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరవేసేందుకు ప్రతి కార్యకర్త బాధ్యత తీసుకోవాలి. గ్రామ స్థాయిలోనూ బీజేపీ బలపడాల్సిన అవసరం ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి , రాష్ట్ర కార్యదర్శి మాదగోని శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్,బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి ,బిజెపి నల్లగొండ మండల అధ్యక్షులు బోగరి అనిల్ కుమార్ ,మండల ప్రధాన కార్యదర్శులు బాకీ నర్సింహా,సురుకంటి వెంకట్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకన్న , దళిత మోర్చా మండల అధ్యక్షులు పోతేపాక శంకర్ ,బూతు అధ్యక్షులు కొప్పోజు సైదాచారీ మరియు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెన్ పహాడ్ పిఎస్ ను తనిఖీ చేసిన డి ఎస్ పి ప్రసన్న కుమార్

### శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

### డ్రగ్స్ అమ్మిన,సేవించిన చట్టరీత్యా నేరం

### సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెడితే కఠిన చర్యలు

### సూర్యాపేట డిఎస్పి ప్రసన్న కుమార్

**పెన్ పహాడ్, ఆగస్టు 3(ప్రజా జ్యోతి):**

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్ తెలిపారు. జనరల్ తనిఖీల్లో భాగంగా ఆదివారం సాయంత్రం ఆయన పెన్ పహాడ్ పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయిని అమ్మిన, సేవించిన చట్టరీత్యా నేరం అని ఎవరైనా అనుమానితులు కనిపిస్తే 100 కి డయల్ చేయాలని సూచించారు. సైబర్ క్రైమ్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సోషల్ మీడియాలో వచ్చే ఏపీకే ఫైల్స్ ఇన్స్టాల్ చేసుకోవద్దని సూచించారు. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు విద్వేషాన్ని రెచ్చగొట్టే పోస్టులు పెట్టినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అనంతరం రికార్డు లు తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలు పరిశు భ్రంగా ఉంచడంలో పెన్ పహాడ్ ఎస్ఐ కస్తల గోపికృష్ణ పనితీరును మెచ్చుకున్నారు. మండలంలో జరుగుతున్న దొంగతనాలను అరికట్టడంలో గంజాయి విక్రయిస్తున్న వారి పట్ల ఎస్ఐ కష్టాల గోపికృష్ణ బాధ్యతలను ప్రశంసించారు ఈ కార్యక్రమంలో సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్సై కస్తాల గోపికృష్ణ, పాల్గొన్నారు.

# వైభవంగా శ్రావణమాస బోనాలు





**కోదాడ టౌన్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):**

సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగను కోదాడ పట్టణ వాసులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున తలపై బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా తరలి వెళ్లి పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న ముత్యాలమ్మ తల్లి ఆలయల చుట్టూ ప్రదక్షిణాలు చేసి అమ్మవారికి నైవేద్యం, చీరలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులతో వర్షాలు బాగా కురిసి చెరువుల నుండి పాడిపంటలు సమృద్ధిగా పండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులను కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు.

# ఘనంగా స్నేహితుల దినోత్సవం

### అన్ని బంధాల కన్నా స్నేహబంధం ఎంతో విలువైనది

### వసతి గృహ సంక్షేమ అధికారి వంగపల్లి పద్మ

**కోదాడ టౌన్ ,ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):**

కోదాడ పట్టణంలోని బాలాజీ నగర్ లో గల ప్రభుత్వ గిరిజన కళాశాల వసతిగృహంలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. వసతి గృహ సంక్షేమ అధికారి వంగపల్లి పద్మ విద్యార్థులకు స్నేహితుల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం విద్యార్థులు ఒకరి చేతికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకొని స్నేహానికి గుర్తుగా విద్యార్థులు అంతా కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని బంధాల కన్నా స్నేహబంధం ఎంతో విలువైనదని స్నేహితులు ఇచ్చిన సలహాలతో సమాజంలో గొప్పవారైన వ్యక్తులు ఎంతోమంది ఉన్నారని అన్నారు. అనంతరం ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలిపారు.





## ఘనంగా స్నేహితుల దినోత్సవం

**కోదాడ టౌన్ ,ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):**

పార సీతయ్య మిత్రమండలి ఆధ్వర్యంలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కోదాడ పట్టణంలో మిత్ర మండలి సభ్యులు అంతా కలిసి ముత్యాలమ్మ తల్లిని దర్శించుకుని అనంతరం ఆత్మీయంగా ఒకరి చేతికి ఒకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అన్ని బంధాల కన్నా స్నేహబంధం ఎంతో గొప్పమైనదని స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అంటూ స్నేహితుల దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందన్నారు.



# స్నేహితుల దినోత్సవం రోజున పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

సూర్యాపేట పట్టణంలోని సిద్ధార్థ హైస్కూల్ లో1989- 90 విద్యా సంవత్సరపు ఎస్ ఎస్ సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఆదివారం ఆ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఎన్నో ఏళ్ల తర్వాత కలుసుకున్న వారంతా ఆత్మీయంగా పలకరించుకొని భావోద్వేగానికి లోనయ్యారు.స్నేహితుల దినోత్సవం రోజున ఒక చోట చేరి సందడి చేశారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మద్రు హనుమంతరావును ఘనంగా సన్మానించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తమ పాఠశాలలో చదువుకున్న నాటి విద్యార్థులంతా నేడు వివిధ ఉన్నత స్థాయిలలో ఉండటం పట్ల ఆనంద వ్యక్తం చేశారు.ఎంతో మంది విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు సిద్ధార్థ హై స్కూల్ పునాది వేసిందన్నారు. నాటి విద్యార్థులు మాట్లాడుతూ తాము 2013లో మొదటిసారిగా పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించామన్నారు.తమతో చదువుకున్న విద్యార్థికి ఆర్థిక చేయూతని అందించామని తెలిపారు.మరలా 12 సంవత్సరాల తర్వాత స్నేహితుల దినోత్సవం రోజున తామంత ఒకచోట కలుసుకోవటం ఆనందంగా ఉంద న్నారు. సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమం లో రాధిక, శిరీష, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, విజయ్ కుమార్,ఎ హనుమంతరావు,విజయకృష్ణ, మంజుల, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# రణభేరి సభకు తరలి వెళ్లిన ఆర్యవైశ్యులు

### ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదగాలి

### ఆర్యవైశ్య మహాసభ సూర్యపేట జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు



**కోదాడ టౌన్, ఆగస్టు 3 ( ప్రజా జ్యోతి):**

హైదరాబాదులో జరిగే వైశ్య రాజకీయ రణభేరి సభకు కోదాడ పట్టణం నుంచి ఆర్యవైశ్యులు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న అన్ని ఎన్నికల్లో అన్ని పార్టీలు తమ జనాభా ప్రాతిపదికన తమకు అవకాశాలు కల్పించాలన్నారు. ఆర్యవైశ్యులకు ఏ పార్టీలో అవకాశం కల్పించిన అందరూ కలిసికట్టుగా ఉండి గెలిపించుకోవాలని సూచించారు. సామాజిక సేవా కార్యక్రమాలు, వ్యాపారాల్లో ముందున్న ఆర్యవైశ్యులు రాజకీయంగా ఎదిగినప్పుడే తగిన గుర్తింపు వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రాజకీయ విభాగం అధ్యక్షులు కుక్కడపు బాబు, ఉపాధ్యక్షులు బండారు శ్రీను, గరినే శ్రీధర్, ఓరుగంటి ప్రభాకర్, గురునాథం, గాదంశెట్టి శ్రీను, యాద సుధాకర్, పురుషోత్తం, పైడిమర్రి నారాయణరావు, వెంకటనారాయణ, వంగవీటి శ్రీను, పత్తి నరేందర్, నూనె నాగన్న, పైడిమర్రి సతీష్, వంగవీటి లోకేష్, నాగరాజు, చీదెళ్ల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని బంధాల కంటే స్నేహబంధం ఎంతో విలువైనది

### మహర్షి డిగ్రీ కళాశాలలో ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 03(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాలలో ఆదివారం స్నేహితుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టుకొని స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ఆనందం వ్యక్తం చేశారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్,కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ జిన్నె రమాదేవి మాట్లాడుతూ అన్ని బంధాల కంటే స్నేహబంధం ఎంతో విలువైనది,సృష్టిలో అత్యంత మధురమైనది స్నేహమని అన్నారు.ప్రపంచంలో స్నేహానికి మించింది ఏమీ లేదని,స్నేహం ఒక్కటే శాశ్వతమని తెలిపారు.కులాలకు,మతాలకు అతీతమైనది స్నేహమని అన్నారు.విద్యార్థులంతా కలిసి స్నేహితుల దినోత్సవ వేడుకలు నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు.



# ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట వెయ్యాలి

## ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 03(ప్రజాజ్యోతి)**

:ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పెద్దపీట వేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు.ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆగస్టు,సెప్టెంబర్ మాసాలలో ప్రజా సమస్యలపై సర్వేలు నిర్వహించి మండల కేంద్రాలలో ఆందోళన,పోరాటాలు నిర్వహిస్తామన్నారు.జిల్లాలో అనేక సమస్యలు దశాబ్దాలుగా ఉన్నాయని వాటిని పాలకులు పరిష్కరించడంలో ఘోరంగా వైఫల్యం చెందాయని విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న ఇచ్చిన హామీలు అమలు కాలేదన్నారు.జిల్లాలో ఇటీవల కురిసిన వర్షాల మూలంగా ప్రజలుటైఫాయిడ్,చికెన్ గున్యా,డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు.ప్రతి ఇంట్లోఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విష జ్వరాలు,అంటూ వ్యాధుల బారి నుండి ప్రజా ఆరోగ్యాన్ని రక్షించడంలో వైద్య,ఆరోగ్యశాఖ మొద్దు నిద్రలో ఉందని విమర్శించారు.అంటూ వ్యాధులు,విష జ్వరాలు ప్రబలకుండా ఉన్నందుకు అన్ని గ్రామ,పట్టణలలో పారిశుద్ధ్య చర్యలు వేగవంతం చేసి,దోమల నివారణకు చర్యలు చేపట్టాలని కోరారు.పి.హెచ్.సి సెంటర్లలో మందుల కొరత లేకుండా చూడాలన్నారు.అన్ని వార్డులలోవైద్య,ఆరోగ్య సిబ్బందిని పంపించి సంచారా వైద్య బృందాల ద్వారా ప్రజలందరికీ వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు.ఖాళీగా ఉన్న డాక్టర్,స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కో లిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ములకలపల్లి రాములు,నాగారపు పాండు,మట్టి పెళ్లి సైదులు,కోట గోపి,చెరుకు ఏకలక్ష్మి పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం....!- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, ఆగస్టు 03,(ప్రజాజ్యోతి):**

పేద ప్రజల ఆరోగ్యం కోసం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్). ఆదివారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ



జూనియర్ కళాశాలలో ఓజోన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సతీమణి మాధవితో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఎల్ఆర్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రజల కోసం మెరుగైన విద్య వైద్యం అందించేందుకు తాను నిరంతరం కృషి చేస్తున్నానని, తన కృషిలో భాగంగా స్వచ్ఛంద సంస్థలు రైస్ మిల్లర్స్ పలువురు ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాలు ముందుకు వచ్చి తమ వంతు సహాయ సహకారాలు అందించటం శుభసూచకం అన్నారు. ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ నియోజకవర్గంలో నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ శిబిరంలో రోగులకు జనరల్, ఆర్థో, న్యూరో, కార్డియాలజీ, ఆప్తమాలజీ,



ఈసీజీ,2డి ఈకో, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను ఉచితంగా అందజేశారు. ప్రముఖ జనరల్ సర్జన్ డాక్టర్ భరత్ కుమార్, కార్డియాలజిస్ట్ డాక్టర్ సురేష్ గుడే, న్యూరో సర్జన్ డాక్టర్ నిఖిల్ దేశ్ ముఖ్, ఆర్థోపెడిక్ డాక్టర్ కళ్యాణ్, గైనకాలజిస్ట్ డాక్టర్ అరుణ, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఇంద్రసేనారెడ్డి లు వైద్య సేవలు అందించారు. ఇంత మంచి కార్యక్రమాన్ని నిర్వహించిన ఓజోన్ హాస్పిటల్ డైరెక్టర్స్ మధుసూదన్ రెడ్డి, రవీందర్ రెడ్డిలను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి , గోదాల జానకిరామ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు క్రికెటర్ జానీ, రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కొప్పుల వేణారెడ్డి



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 03(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట పట్టణంలోని పబ్లిక్ క్లబ్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో సూర్యాపేట పట్టణ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేట పట్టణ స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడలకు అన్ని విధాలా కృషి చేస్తుందని ఇలాంటి టోర్నమెంట్ లు ముమ్ముందు మరెన్నో నిర్వహిస్తామని తెలిపారు.

# సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షునిగా రాందేని ఆదినారాయణ

**సూర్యాపేట టౌన్,ఆగస్టు 03(ప్రజాజ్యోతి):**

సూర్యాపేట పట్టణ ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షునిగా రాందేని ఆదినారాయణ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఆదివారం అంజనాపురి కాలనీ సమీపంలో గల ఆదిత్య ట్రాక్టర్ గ్యారేజీ లో సూర్యాపేట ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ గౌరవ సలహాదారులు,మెకానిక్ సభ్యుల సమక్షంలో రాందేని ఆదినారాయణను ఏకగ్రీవంగా రెండవసారి ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను రెండవసారి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు.నా మీద నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు నేను యూనియన్ సభ్యుల కోసం అన్ని విధాల సహకరిస్తూ ఎలాంటి సమస్యలు వచ్చినా పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు.మెకానిక్ లు అందరూ కలిసిమెలిసి ఉండాలని ఎలాంటి సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని తెలిపారు.మొదటిసారి అధ్యక్షునిగా ఉన్నప్పుడు యూనియన్ సభ్యులకు లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు చేయించాను,అదేవిధంగా అకాల మరణం చెందిన మెకానికుల కుటుంబాలకు అందరూ కలిసి ఆర్థిక సాయం చేసి వారి కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కోకుండా



నిలబడ్డాము.ఇక ముందు కూడా మెకానికులకు ఎలాంటి సమస్య వచ్చినా నేను ముందుండి సమస్యను పరిష్కరిస్తాను.సమాజంలో ట్రాక్టర్ మెకానిక్ అసోసియేషన్ ఆదర్శంగా ఉండేలా చూస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ముఖ్య నాయకులు అనుముల పుల్లయ్య చారి,సుంకు కృష్ణ,ఎస్. కె. యూసుఫ్,రావి పహాడ్ శ్రీనివాసరావు,కుంచారపు నాగిరెడ్డి,బంధనాదం రాజు,గౌరవ సలహాదారులు,మెకానిక్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిట్టి చేతులు....
# స్నేహ హస్తాన్ని అందించాయి...!





ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు

మిర్యాలగూడ, ఆగస్టు 03,(ప్రజాజ్యోతి):

పట్టణంలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఎమ్మెల్యేకు స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియపరచి, ఫ్రెండ్షిప్ బ్యాండ్లు కట్టి స్వీట్స్ తినిపించారు. కార్యకర్తలు నాయకుల పిల్లలు చిట్టి చేతులతో ఎమ్మెల్యేకు ఫ్రెండ్షిప్ బ్యాండ్స్ కట్టి, స్వీట్ తినిపించి శు భాకాంక్షలు తెలిపారు. వారి ఆప్యాయతతో మురిసిపోయిన ఎమ్మెల్యే చిన్నారులతో కలిసిపోయి సరదాగా కబుర్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో స్నేహితుడి పాత్ర ఎంతో ముఖ్యమైనదని అన్నారు. అన్ని బంధాల కంటే కూడా నిజమైన స్నేహబంధం గొప్పదని, ఆ బంధానికి కుల మత భేదాలు, కలిమిలేములు, వయస్సుతో సంబంధం లేని గొప్ప బంధం అన్నారు. ప్రతి మనిషి స్నేహితులను కలిగి ఉండటం అదృష్టం అన్నారు. ఆహ్లాదకరంగా జరిగిన ఈ కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, గాయం ఉపేందర్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## భయానక ఆక్సిడెంట్

అతి వేగం అజాగ్రత్త రెండు

నిండు ప్రాణాలు బలి

రక్తసిక్తంగా మారిన రోడ్డు

భయాందోళనకు గురి అయిన ప్రజలు

బ్రేక్ ఫెయిల్ కావడం తొ దుకాణ సముదయాలలో దూసుకు వచ్చిన లారీ

స్పాట్ లోనే ఇద్దరి మృతి

మరో ముగ్గురికి తీవ్ర గాయాలు

భువనగిరి,ఆగస్ట్ 3(ప్రజాజ్యోతి)



భువనగిరి పట్టణం లోని,జగదేవపూర్ చౌరస్తా వద్ద,బ్రేక్ ఫెయిల్ అయిన లారీ బీభత్సం సృష్టించింది.జగదేవ్పూర్ నుంచి,భువనగిరి వైపుకు వచ్చిన,లారీ బ్రేకులు ఫెయిల్ అయి జగదేవ్ పూర్ చౌరస్తా వద్ద ఎదురుగా ఉన్న దుకాణ సముదాయల వైపు పాదాచారుల వైపు,ద్విచక్ర వాహనాల మీదికి దూసుకు వెళ్ళింది.దీంతో అక్కడ నడుచుకుంటూ వెళుతున్నసూరారం హైదరాబాద్ కి చెందిన రమేష్ కృష్ణ అనే వ్యక్తి వయస్సు,35 స్పాట్లోనే చనిపోయాడు.అదే విధంగా శివ అనే వ్యక్తి ని ఆసుపత్రి కి తరలించే లోపే ప్రాణాలు వదిలాడు.ఒక్కసారే అందరు ఉలిక్కి పడ్డారు.ఏం జరిగింద,అని కొద్ది సేపటి దాక ఎవ్వరికి అర్థం కాలేదు.ప్రజలు భయాందోళనకు గురి అయ్యారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ట్రాఫిక్ క్లియర్ చేసి ప్రమాదం లో గాయపడిన మిగత ముగ్గురిని సరక్షితంగా కేసు ఆసుపత్రి కి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ తెలిపారు.


## ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే కుంభం

వలిగొండ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి ప్రతినిధి)

మండల పరిధిలోని అప్పారెడ్డి గ్రామంలో కొలువైన ముత్యాలమ్మ ఆలయంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదివారం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముత్యాలమ్మ ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో పాడిపంటలతో సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వాకిటి అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ నూతి రమేష్ రాజ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాశం సత్తిరెడ్డి, తుమ్మల శ్రీనివాస్, తదితరు లు పాల్గొన్నారు.



## కోలా కు తెలంగాణ ఐకాన్ అవార్డు ప్రధానం



హుజూర్ నగర్, ఆగస్టు 3 (ప్రజా జ్యోతి):

జర్నలిజంలో విశేష సేవలు అందిస్తూ సమాజ హితం కోసం నిరంతరం పనిచేస్తున్న సూర్యాపేట జిల్లా టియు డబ్ల్యూజె (ఐజెయు)యూనియన్ జిల్లా అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ కోలా నాగేశ్వరరావు కి తెలంగాణ తల్లి ఐకాన్ అవార్డు ప్రధానం చేశారు. శనివారం రాత్రి హైదరాబాదులోని రవీంద్రభారతిలో తెలంగాణ సాంస్కృతిక శాఖ, సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో భారతదేశ స్వతంత్ర దినోత్సవ సంబరాలు సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం జరిగిన అవార్డుల ప్రధానోత్సవంలో కోలా నాగేశ్వరరావుకి తెలంగాణ తల్లి ఐకాన్ అవార్డును శాసనమండలి ప్రతిపక్ష నేత మాజీ స్పీకర్ మధుసూదనా చారి అందజేసి మాట్లాడారూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రభుత్వ పథకాలు పేదలకు అందించడంలో పత్రికల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అన్నారు. జర్నలిస్టులు సమాజ హితం కోసం పనిచేస్తున్నారని అభినందించారు. అట్టడుగు వర్గాల అభివృద్ధికి చేయూత అందించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వాలు దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వాలు జర్నలిస్టులకు భద్రత కల్పించాలన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వ పథకాలు ప్రత్యేకంగా మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పూలే ఫౌండేషన్ చైర్మన్ బోయ గోపి, విన్నపం ఒక పోరాటం స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు లీలావతి, బీసీ సంఘం నాయకులు ఉప్పు సత్యనారాయణ, బాలకృష్ణ , పరమేశ్వరి, నామోజీ, నవిత, బాగమ్మ నిర్మల పాల్గొన్నారు.

## కొనసాగుతున్న మూలమంత్ర హెూమములు

శ్రీ వేంకటేశ్వర స్వామికి పవిత్రోత్సవములు

వేద,ప్రబంధ పారాయణములు

సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 03(ప్రజాజ్యోతి):

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో పవిత్రోత్సవములు కొనసాగుతున్నాయి.రెండవ రోజు అగ్ని ప్రతిష్ట,మూల మంత్ర హెూమములు శ్రీ పాంచరాత్ర ఆగమ పండితులు యజ్ఞాచార్యులు నల్లాన్ చక్రవర్తుల హరిచరణ్ ఆచార్యుల ఆధ్వర్యంలో స్వామివారికి పవిత్ర మాల అలంకరణ నిర్వహించారు.యాగశాలలో ద్వార,తోరణ, ధ్వజ,కుంభ ఆరాధనలు నిర్వహించి యజ్ఞ కుండం లో అగ్నిప్రతిష్ట చేసి మూల మంత్ర హెూమాలు నిర్వహించి నిత్య పూర్ణాహుతి కొనసాగించారు.తదనంతరం స్వామివారికి నివేదన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు నల్లాన్ చక్రవర్తుల వేణుగోపాలాచార్యులు కార్యనిర్వహణ అధికారి శ్రీనివాసరెడ్డి అర్చకులు సంకర్షణచార్యులు శ్రీహరి ఆచార్యులు ఫణికుమార్ ఆచార్యులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే సహించం

## కేంద్ర మంత్రులు అర్థం లేని మాటలు

## బీసీ రిజర్వేషన్ల విషయంలో బిజెపి నాయకుల మాటల్లో స్పష్టత లేదు

## బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



**నల్లగొండ ఆగస్టు 3(ప్రజా జ్యోతి )**

బిజీ రిజర్వేషన్లను అడ్డుకుంటే సహించమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు.ఆదివారం పట్టణంలోని రత్న ఫంక్షన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి,బిజెపి నాయకులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీసీ జాబితాలో ముస్లింలను కలిపినారు అని వంకతో కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను అడ్డుకోవడానికి కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు తమ వైఖరి మార్చుకోకపోతే వారి పర్యటనలను ఆడుకుంటామన్నారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ఆగస్టు రెండో వారంలో సడక్ బంద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. రిజర్వేషన్ల విషయంలో చర్చించడానికి బిజెపి నాయకులు రావాలని సవాల్ విసిరారు.హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలోకి వచ్చిన కూడా ఏమీ లేదని, సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నైనా చర్చించుకుందాం అని సవాల్ విసిరారు. అవసరమైతే హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన చర్చ పెడదామన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజీ కూడా బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ సి ఐ కూడా బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలిపారని హర్షం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీ కూడా బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలపడం హర్షనేమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కాసోజు విశ్వనాథం ,నేలపట్ల సత్యనారాయణ, నాయకులు చోల్లెటి రమేష్, గోపాలకృష్ణ, ఆదినారాయణ,కేసబోయిన శంకర్ ముదిరాజ్, నల్ల మధు యాదవ్, లాలయ్య, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాల రాంనగర్ నూతన కమిటీ అధ్యక్షులుగా మైసోల్ల రాజు



**వలిగొండ ఆగస్టు 3 ప్రజా జ్యోతి**

వలిగొండ పట్టణ కేంద్రంలో ఆదివారం రాంనగర్ కాలనీలో గణేష్ నవరాత్రి ఉత్సవాల కమిటీని ఎన్నుకున్నారు.కమిటీ అధ్యక్షులుగా మైసోల్ల రాజు, ఉపాధ్యక్షులుగా మైసొల్ల మత్స్యగిరి,ప్రశాంత్, నరేష్, కలకూరి మధుప్రధాన కార్యదర్శులుగా కలుకూరి రాజు,కోమిరెల్లి సురేష్, మైసోల్ల శ్రీకాంత్, గణేష్కోశాధికారిగా మైసోల్ల శ్రీకాంత్,వేణుప్రచార కార్యదర్శి గా నాగేల్లి భాను,నానచర్ల గణేష్,బత్తిని సాయి చరణ్, సాంస్కృతిక కార్యదర్శిగా మైసోల్ల సాయి,వంశీ,కార్యవర్గ సభ్యులుగా కాంబోజు రాజు, సురేందర్ రెడ్డి,శివ,నరేష్,పాండు, నవీన్, గణేష్,చింటూ, మహేందర్,సన్నీ, రమేష్,అర్జున్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే గణేష్ నవరాత్రి ఉత్సవాలను రామ్ నగర్ కాలనీలో ప్రశాంతంగా నిర్వహిస్తామని అంతేకాకుండా మండల కేంద్రంలోని ప్రజలు రాంనగర్ గణేష్ ని వద్ద నిర్వహించే పూజల్లో పాల్గొని ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

# తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న పీసీసీ డెలిగేట్

**భువనగిరి,ఆగస్ట్ 3(ప్రజాజ్యోతి)**

భువనగిరి పట్టణం లోని,ఆర్ బి నగర్ లో ని బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన తొట్టెల ఊరేగింపులో పాల్గొన్న,పీసీసీ డెలిగేట్ తంగళ్లపల్లి రవికుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి లో భాగమని,బోనాల పండుగ కులమతాల కంటే,సంస్కృతి సంప్రదాయాలకే, ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. అదే విధంగా యువత చెడు వ్యసనాల కు అలవాటు,పడకుండా ఆధ్యాత్మిక వైపు నడుచుకో వాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పచ్చల జగన్,అజీం భాయ్ హమీద్,శివ సాయి వినయ్ కూర శివకుమార్ మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# పాతికేళ్ల జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు...!

## రియాన్ కాలేజీలో పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**మిర్యాలగూడ, ఆగస్టు 03,(ప్రజాజ్యోతి) :**

స్నేహితుల దినోత్సవ శుభ సందర్భాన పాతికేళ్ల నాటి విద్యార్థులు చేసిన అల్లరి, చూపిన ఆప్యాయత అనురాగాలతో పాటు నాటి తీపి జ్ఞాపకాలను నేడు గుర్తు చేయడం, పాతికేళ్ల తర్వాత స్నేహితులు ఒకటి కావటం ఆనందంగా ఉందని విద్యోదయ పాఠశాల వ్యవస్థాపకులు పుప్పాల సత్యం అన్నారు. ఆదివారం 1999 - 2000 బ్యాచ్ కి సంబంధించిన విద్యార్థులు కేశవ్ నగర్ లోని రియాన్ బీఈడీ కాలేజీలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడారు. 25 సంవత్సరాల క్రితం పదో తరగతి చదువుకున్న ప్రతి విద్యార్థి తనకు జ్ఞాపకం ఉన్నారని ఆనాటి విద్యా ర్థులు నేడు ఎంతో ప్రయోజకులుగా మారి తన ముందు నిలబడడం ఎంతో ఆనదంగా ఉందన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులుగా, వ్యాపారవేత్తలుగా, విదేశాల్లో స్థిరపడిన వారుగా అన్ని రంగాల్లో నాటి విద్యార్థులు నేడు ఎదగడం శుభ పరిణామం అన్నారు. ఇప్పటికీ ప్రతి ఒక్కరూ అన్యోన్యంగా ప్రేమ ఆప్యాయతలతో ఒకరినొకరు పలకరించుకోవడం భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలబడడం సంతోషదాయకమన్నారు. టెక్నాలజీ మారిన మన సంస్కృతి సాంప్రదాయాలను మరవరాదని మాతృభాషను సైతం విస్మరించకుండా తమ చిన్నారులను పెంచాలని కోరారు. ఎంత ఎత్తుకు ఎదిగిన వచ్చిన స్థానాన్ని మరవకుండా భవిష్యత్తును చక్కగా నిర్మించుకోవడంతోపాటు మీ యొక్క క్రమశిక్షణ, పట్టుదల, ప్రేమ ఆప్యాయతలను మీ వారసులకు సైతం అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తు చేశారు. అనంతరం నాటి విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలతో తమ వయసును మరిచిపోయి ఆహ్లాదకరంగా గడిపారు. నాటి ఉపాధ్యాయులు జి శ్రీనివాసరావు. ఎం లక్ష్మీనరసింహారెడ్డి. పుప్పాల యాదగిరి, రాపోలు శ్రీనివాస్, ఎస్కే ముస్తఫా, వెంకట్ రెడ్డి , డి సత్యనారాయణ రెడ్డి , రాజేశ్వరరావు పున్నమ్మ, గీతాంజలి. అమృతమ్మ. నీరజ. ప్రమీల. కమలలను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టీ. శోభారాణి, జి.అర్చన, డి. మంగ్తా నాయక్,ఎన్ నాగూర్ తదితరులున్నారు.



# బుద్ధవనం ఒక మహా అద్భుతం సినీనటి యమున

## బుద్ధవనం సందర్శించిన సినీనటి

**నాగార్జునసాగర్ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)**

అంతర్జాతీయ ప్రమాణాలతో నాగార్జునసాగర్ లో నిర్మించిన బుద్ధవనాని ఆదివారం సినీ నటి యమున సందర్శించారు. నాగార్జునసాగర్ లోని దమ్మ నాగార్జున విపస్సన ధ్యాన కేంద్రంలో గత పది రోజులుగా నిర్వహించిన విపస్యన కోర్సును పూర్తి చేశారు.ఆదివారం బుద్ధ వనం సందర్శించగా మహా స్తూపం లోని సమావేశ మందిరంలో బుద్ధ వనం



విశేషాలు తెలిపే వీడియో చిత్రాన్ని వీక్షించిన అనంతరం మహా స్తూపం లోని ధ్యాన మందిరంలో బుద్ధ జ్యోతిని వెలిగించారు. వీరికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన,ఎస్టేట్ మేనేజర్ రవిచంద్ర లు పంచశీల కండువాతో సత్కరించారు.అనంతరం బుద్ధ వనంలోని బుద్ధ చరిత వనం,జాతకవనం,ధ్యాన వనములను సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు బుద్ధవనం ఒక అద్భుత కట్టడం,ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున సాగర్ లో బుద్ధవనం నిర్మించడం ఒక మహా అద్భుతమని అన్నారు,వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ, నాగార్జునసాగర్ ,బుద్ధవనం విశేషాలను వివరించారు.



# ఆలేరు ఎంఎల్ఏ కు గొలుసు కట్టు చెరువులను, నింపి కాలేజీ మంజూరి చేయాలని బిజెపి వినతి

రాజాపేట ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)

రాజపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మంజూరి చేసి, మండలంలోని అన్ని గొలుసు కట్టు చెరువులను కాలువల ద్వారా నీటిని నింపాలని కోరుతూ ఆదివారం రాజపేట మండల బిజెపి ఆధ్వర్యంలో ప్రభుత్వ అభివృద్ధి పత్రం అందజేశారు. భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షులు మేకల రమేష్ అధ్యక్షతన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని కలిసి వెంటనే మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మండలంలోని అన్ని గొలుసుకట్టు చెరువుల నింపాలని కోరారు. ఒకవేళ జాప్యం చేసినట్లయితే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు ధర్నా చేస్తానన్నారు. ఈ



కార్యక్రమంలో రాజపేట మాజీ ఎంపిటిసి దాచేపల్లి రాజు, పట్టణ అధ్యక్షులు సాధన బోయిన శంకర్, కుమ్మరి లక్ష్మణ్,దాచేపల్లి శ్రీనివాస్, మెండు భగవాన్ రెడ్డి, మార్క శివ,కాసోజు సంపత్, బిర్రు సురేష్, కోయ మధు,చింతం వేణు,పూస రాజు, చిగుల్లా బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# 3వ వాడ పద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ మంజూరీకై వినతి పత్రం!



రాజాపేట ఆగస్టు: 03(ప్రజా జ్యోతి)

రాజపేట పట్టణ కేంద్రంలో 3వ వాడ కట్టు పద్మశాలి సంఘం కమ్యూన్టి హాల్ మంజూరి కోసం ప్రభుత్వ విప్ , ఆలేరు ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సంద్భంగా ఆయన సానుకూలంగా స్పదించిన ఎంఎల్ఏ త్వరలో 5లక్షల రూపాయలు మంజూరు చేస్తా అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పద్మ శాలి మూడో వాడకట్టు సభ్యులు పెంట రమేష్,బల్ల కృష్ణ , గర్దాస్ శ్రీశైలం, పెంట సత్యనారాయణ వెంగాల్దాస్ హరిబాబు , కొంక భాస్కర్, సన్నపురి నర్సింహులు తదితరులుపాల్గొన్నారు.

# రాజపేటలో అన్ని వాడలలో పర్యటించి సమస్యలు నేరుగా అడిగి తెలుసుకున్న ప్రభుత్వ విప్.....

## ప్రజలు వెంట నడువగా మార్నింగ్ వాక్ లో పాల్గొన్న బీర్ల అయిలయ్య........

## గ్రామపంచాయతీ కార్మికుల చీపురు పట్టి చెత్త ఊడ్చి,, డ్రైనేజీ లో చేత్త తొలగించిన ఎమ్మెల్యే బీర్ల............

రాజాపేట ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)

పేరుకు ఇండ్లు ఇచ్చినట్టు కాదు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు అందరూ గృహప్రవేశం చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల అని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. ఆదివారం ఉదయం ఏడు గంటలకు రాజపేట మండల కేంద్రంలోని రజక కాలనీ, ఎస్సీ కాలనీ, నమిల చౌరస్తా, అన్ని వాడలలో ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. రాజపేట పట్టణంలో 40 ఇండ్లు మంజూరు కాగా 34 మంది లబ్ధిదారులు పనులు ప్రారంభించారని అందులో ఒకరికి బేస్మెంట్ బిల్లు రాగా మరో 14 మంది లబ్ధిదారులకు వారం రోజుల్లో బిల్లు రానున్నట్లు సెక్రటరీ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేకు వివరించారు. మార్నింగ్ వాక్ చేసి పలువురిని ఆప్యాయంగా పలకరించారు. ఇందిరమ్మ రాజ్యంలో పేదవారి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. రాజపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు తెలుసుకుని చీపురు పట్టి ఊడ్చి, డ్రైనేజీలో చెత్త తీశారు. మహిళా సంఘాలలో లక్ష రూపాయలు ఇండ్ల లబ్ధిదారులకు రుణం తక్షణమే మంజూరు చేస్తున్నామని బిల్లు మంజూరు అయినప్పుడు 20,000 రూపాయలు కట్ అవుతాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేస్తున్న లబ్ధిదారులను కలిసి పురోగతి ఎక్కడ వరకు వచ్చిందో తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే మెటీరియల్ అమ్మాలని సూచించారు. సిమెంట్ ఇటుకలు తయారు చేస్తున్న కేంద్రాన్ని పరిశీలించి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు తక్కువ ధరలకు సప్లై చేయాలని కోరారు. రాజపేట మండల కేంద్రంలో ఉన్న పంచాయతీ కార్మికుల సమస్యలు తెలుసుకుని వారు చేస్తున్న పనిని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య చేశారు. ప్రతి నిత్యం వారు, గ్రామప్రజలు బాగుండాలని, వాతావరణం బాగుండాలని చేస్తున్న సేవను గుర్తు చేస్తూ గ్రామపంచాయతీ చీపురు పట్టుకొని చెత్త ఉడ్చారు. గ్రామపంచాయతీ కార్మికులకు కూడా ఈ ప్రభుత్వం మొదటి విడతలో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిందని నిర్మాణం జరుగుతున్న ఇంటిని పరిశీలించారు. అదేవిధంగా వారికి 50 బస్తాల సిమెంటును అందజేస్తామని హామీ ఇచ్చారు. దసరాలోపు గృహప్రవేశాలు చేస్తే పట్టుబట్టలు యాటపోతు ఇస్తానని అన్నారు. నమిల చౌరస్తాలో అశోక్ టీ స్టాల్ వద్ద చాయి పెడుతూ ఉదయం 5 గంటలకు నేనే చాయ్ పెట్టుకుని తాగి మార్నింగ్ వాక్ చేసే వాడిని అని ఐలయ్య ఆహ్లాదపరిచారు. మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి అల్పాహారం ఏర్పాటు చేశారు. ప్రజలతో కలిసి బీర్లు ఐలయ్య అల్పాహారం చేశారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య వెంట రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రామ్ రెడ్డి, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాడోత్తు విఠల్ నాయక్, నమిల కేదారి గౌడ్, గౌటే లక్ష్మణ్, రాజపేట పట్టణ శాఖ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, ఆలేరు నియోజకవర్గ యువజన విభాగం ఉపాధ్యక్షులు మీడియా ఇన్చార్జి ఇంజ నరేష్, పెద్దోళ్ల ప్రభాకర్, ఆడెపు శ్రీశైలం, ఆకిరెడ్డి రమేష్ అంకతి రమేష్, రాపాక తిరుపతి, బొంత సుధాకర్, పాండవుల బసవరాజ్ గౌడ్, చల్లూరు బాల నర్సయ్య, రేగు సిద్ధులు, రఘునాథపురం అధ్యక్షులు రమేష్, భద్రయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్, కొత్తజాల పాండు, రావుల హరిబాబు రేణిగుంట అధ్యక్షులు బొద్దుల నగేష్, రేణిగుంట కొక్కొండ సిద్ధులు వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు. లిపద్మశాలి సంఘం కమ్యూనిటీ హాల్ మంజూరీకై వినతి: రాజపేట పట్టణ కేంద్రంలో3వ వాడ కట్టు పద్మశాలి సంఘం కమ్యూన్టి హాల్ మంజూరి కోసం ఆలేరు ప్రభుత్వ విప్ ఎంఎల్ఏ బీర్ల ఐలయ్య కు వినతి పత్రాన్ని అందజేశారు. అందుకు కోసంసానుకూలంగా స్పదించిన ఎంఎల్ఏ మంజూరు చేస్తా అని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పద్మ శాలి మూడో వాడకట్టు సభ్యులు పెంట రమేష్,బల్లకృష్ణ ,గర్దాస్ శ్రీశైలం ,పెంట సత్యనారాయణ, వేంగాల్దాస్ హరిబాబు, కొంక భాస్కర్, సన్నపురి నర్సింహులు తదితరులుపాల్గొన్నారు.

## ఫ్రెండ్షిప్ డే వేడుకలు : అన్ని బంధాల కన్నా.. స్నేహ బంధమే మిన్న : ఇంజ మహేష్ మాదిగ

యాదాద్రి భువనగిరి జిల్లా, రాజపేట మండలం,.. కల్వపల్లి గ్రామంలో, చర్చి భూమి పూజ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన, ప్రభుత్వ విప్పు, ఆలేరు శాసనసభ్యులు బిర్లా ఐలయ్య స్నేహితుల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐలయ్య స్వయంగా ఫ్రెండ్షిప్ బాండును బట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఎం ఈ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి, కొండపల్లి సురేష్ మాదిగ, రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు... నిమిలా మహేందర్ గౌడ్, కంటెస్టెంట్ జెడ్పిటిసి, బుడిగ పెంటయ్య గౌడ్, ఆలేరు యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, ఇంజ నరేష్, కాలపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు, కాకళ్ళ శ్రీకాంత్, ఇంజశ్రీ రాములు, ఇంజస్ట్ స్టీవెన్, ఎస్సీ సెల్ మండల నాయకులు... కలకుంట్ల సంపత్, బాపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు. మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి విజ్ఞప్తి మేరకు మిల్క్ చిల్లింగ్ సెంటర్ భవనం రిపేర్ల కోసం నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేయాలని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను కోరగా త్వరలోనే నిధులు మంజూరీ చేస్తానని హామీ ఇచ్చారు.



# వికలాంగుల, దివ్యాంగుల పింఛన్లు పెంచాలి

## –బీసీ విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్

మునగాల ఆగస్టు 03 (ప్రజా జ్యోతి):-



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగులకు, దివ్యాంగులకు పింఛన్లు పెంచాలని బిసి విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పచ్చిపాల రామకృష్ణ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన మునగాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ వికలాంగులు ,దివ్యంగులు ప్రభుత్వం ఇచ్చే పింఛను సరిపోక పలు రకాలుగా ఇబ్బందులు పడుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం వారి పట్ల కనికరం చూపించాలని ఎంతో మంది దివ్యాంగులు వికలాంగులు పింఛన్ పెంచాలని డిమాండ్ చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం తక్షణమే వికలాంగులు దివ్యాంగుల పింఛన్ పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# బెస్ట్ ఫ్రెండ్ ప్రోత్సాహంతోనే ఉద్యోగం సాధించాను

నాంపల్లి,ఆగస్టు,03(ప్రజాజ్యోతి)



:స్నేహితులనే వారు రెండు రకాలు ఉంటారు. ఒకరు ఫ్రెండ్ మరొకరు బెస్ట్ ఫ్రెండ్. ఉద్యోగ ప్రిపరేషన్ సమయంలో తన బెస్ట్ ఫ్రెండ్ నేర్లకంటి శివశంకర్ నా నవ్వు వెనుక ఉన్న బాధను మరియు నా కుటుంబ ఆర్థిక పరిస్థితినీ గుర్తించి ఆర్థికంగా ముందుకు నడిపించినట్లు నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాదెపాక సైదులు టిజిఎస్డబ్ల్యుఆర్ఎస్ బాలుర పాఠశాలలో ప్రభుత్వ గురుకుల టీచర్ గా ఉద్యోగం సాధించిన గాదేపాక సైదులు గుర్తుచేసుకున్నారు. తన బెస్ట్ ఫ్రెండ్ వల్ల తన జీవితమే మారిందన్నారు. శివశంకర్ లాంటి బెస్ట్ ఫ్రెండ్ ప్రతి ఒక్కరికి ఉండాలని కోరుకున్నారు. ఆదివారం స్నేహితుల దినోత్సవం సందర్భంగా తన బెస్ట్ ఫ్రెండ్ ప్రోత్సాహంతోనే ప్రభుత్వ ఉద్యోగం సాధించానని గుర్తు చేసుకున్నారు.

# ఘనంగా బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల

### 2004- 05 పదవ తరగతి పూర్వ విద్యార్థులు



నల్లగొండ ఆగస్టు 3(ప్రజా జ్యోతి)

నల్లగొండ పట్టణంలోని బొట్టుగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 2004- 05 సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఆదివారం నల్గొండ పట్టణంలోని ఆ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పాఠశాల విద్యార్థులంతా పాల్గొని తమ పాత అనుభవాలనుగుర్తు చేసుకున్నారు.ఆనాడు వారి ఉపాధ్యాయులు వారిని బోధించడం వలన వారు ప్రస్తుతం ఈ స్థాయిలో ఉన్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఇందిరా, సుదర్శన్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డి ,యాదగిరి రెడ్డి,నిర్మల్ రెడ్డి,వెంకట్ రెడ్డి, శర్మ,వాని పూర్వ విద్యార్థులు మన్న వేణు,శివ, సురేష్,సంతోష్ ప్రభాకర్ ,సైదా,కవిత ,సైదులు,మల్లికార్జున్ పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు పెంచి, అందరిని పర్మినెంట్ చెయ్యాలి

### -సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం



మునగాల ఆగస్టు 03 (ప్రజా జ్యోతి):-

గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికుల సేవలను గుర్తించి వేతనాలు పెంచాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఆదివారం గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ సిఐటియు అనుబంధం మండల కమిటీ సమావేశం మామిడి వెంకన్న అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశ%శీ% లో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ గ్రామాలలో పారుశుద్ధ్యం, మంచినీటి సరఫరా,వీధిలైట్లు,డంపింగ్ యార్డ్స్,హరితహారం,పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠ ధామాలు తదితర పనులు వివిధ కేటగిరీల వారీగా పనిచేస్తు. అనారోగ్యాలు రాకుండా ప్రజల ఆరోగ్యాలను కాపాడుతు పంచాయతీ కార్మికులుగా సేవలందిస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 51 ని సవరించాలని మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని కేటగిరీల వారీగా వేతనాలు పెంచాలని కారోబార్, బిల్ కలెక్టర్ల, ను స్పెషల్ స్టేటస్ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ ఎండ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి వెంకన్న, ఉపాధ్యక్షులు టి ముత్తయ్య, ఎం ముత్తయ్య, బి పరుశురాములు, ఎస్ నాగరాజు, జి ప్రసాద్, రఘు,నరసయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# కులం పేరుతో దూషించిన వారిని శిక్షించాలి.....

### మీరైనా మాకు న్యాయం చేయండి సార్.....

మోతె ఆగస్టు 3( ప్రజా జ్యోతి ):



సూర్యాపేట జిల్లా మోతె మండల పరిధిలోని అప్పన్న గూడెం గ్రామానికి చెందిన ఏనుగు సింధు, పులగం నీరజ,మద్య కొంత కాలంగా భూతగాదాల విషయంలో గొడవలు పడుతూ ఇబ్బందులు గురిచేస్తుండటంతో సంద్ర ముత్తమ్మ అనే మహిళా ఇదేమిటి ఒంటరిగా ఉన్నా ఆడపిల్లను ఒక్కదాన్నే చేసి కొట్టడం సరి కాదు అని ప్రశ్నిస్తే కులం పేరు పెట్టి దుసించడమే కాకుండా అసభ్య కరమైన పదజాలం తో ఇష్టను సారంగా మాట్లాడటం తో వెంటనే మా గ్రామానికి చెందిన కొంత మంది వ్యక్తులను తీసుకొని మోతె పోలీస్ స్టేషన్ లో పిటిషన్ ఇవ్వడం జరిగింది. పిటిషన్ తీసుకొని అప్పుడు ఉన్న ఎస్సై కేసు నమోదు చేయకుండా మహిళను అని కూడా చూడకుండా తిట్టడం జరిగింది. ఇప్పుడు ఉన్న ఎస్సైకి మరొక పిటిషన్ ఇవ్వగ మీ గ్రామానికి వచ్చి ఎంక్వయిరీ చేస్తామని చెప్పడం జరిగింది. అప్పుడున్న ఎస్సైకి పులగం నిరోజ వ్యక్తి కొంత పైకం చెల్లించి మా కేసును చెప్పటాకుండ చేశారని మీరైనా మాకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాము.

# వైభవంగా ముత్యాలమ్మ పండుగ



మఠంపల్లి ఆగస్టు 3 ప్రజా జ్యోతి

మండలంలోని ఉమ్మడి చెన్నాయి పాలెం గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించారు.ముందుగా అమ్మవారిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మరియు మాజీ జెడ్పిటిసి భూక్యా నీలా మంజు నాయక్ దంపతులు చీరే,సారే,గాజులు అందజేసి మొక్కులు చెల్లించారు.గ్రామంలోని ప్రధాన రహదారి నుంచి మహిళలు భారీ ప్రదర్శనగా అమ్మవారికి బోనాలు,మొక్కులు సమర్పించారు.

# మున్సిపాలిటీలో ఘనంగా బోనాల పండుగ వేడుకలు



భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 03 (ప్రజాజ్యోతి)

మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో బోనాల పండుగ వేడుకలు భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో బీరప్ప దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా బీరప్ప స్వామి కామరాతి దేవి కళ్యాణం నిర్వహించారు. అలాగే మున్సిపాలిటీలోని ముక్తపూర్ గ్రామంలో బోనాల పండుగను మహిళలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేశం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవ కుమార్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ మాజీ కౌన్సిలర్ మోటే రజిత రాజు బీరప్ప స్వామి దేవాలయం చైర్మన్ జిట్ట రాజు , తంగేళ్ల మల్లేష్ తంగేళ్ల బాలకృష్ణ తంగేళ్ల సతీష్ కారుని సత్తి జిట్ట విజయ్ తంగేళ్ల దశరథ తదితరులు పాల్గొన్నారు.

## వినియోగదారుల మన్ననలు పొందాలి

నార్కట్ పల్లి, ఆగస్టు3( ప్రజా జ్యోతి ): నల్గొండ జిల్లా నార్కట్ పల్లి మండలం కొండపాకని గూడెం గ్రామానికి చెందిన ప్రజా జ్యోతి దినపత్రిక విలేకరి కుమారులు గుండెబోయిన ఫణిదీప్, మణిదీప్ ,



%ౌ% శివ నూతనంగా ప్రారంభించిన ఎమ్మెన్ ఫ్యాషన్ మెన్స్ వేర్ ను నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎండి అక్బర్, మహేష్, వంశి, ఫిరోజ్, అలివేలు, పద్మ, గంగమ్మ, మంజుల, సాయి తేజ, గాయత్రి, ప్రశాంత్, అభి, చందు, పాల్గొన్నారు.

# కెనరా బ్యాంకును తరలించవద్దు అఖిలపక్ష నాయకులు

### అఖిలపక్ష నాయకులతో సోమవారం ధర్నానిర్వహిస్తున్నట్లు వెల్లడి

నాగార్జునసాగర్ ఆగస్టు 3 (ప్రజా జ్యోతి)

నాగార్జునసాగర్ కెనరా బ్యాంకు తరలించవద్దని ప్రజా పార్టీల నాయకులు వెల్లడించారు,సోమవారం అఖిలపక్ష నాయకులతో ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఆదివారం అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ నాగార్జునసాగర్ హిల్ కాలనీ లో గత 45 సంవత్సరాలుగా సేవలందిస్తున్న కెనరా బ్యాంక్ విజయపురి నార్త్ శాఖ ను హాలియా కు తరలించొద్దని అన్ని పార్టీలు కలిపి సంయుక్తంగా నేడు (సోమవారం) ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి 100 కోట్ల టర్నోవర్ కలిగిన కెనరా,బ్యాంకు, 15వేల ఖాతాలు,2300 బంగారు రుణ ఖాతాలు,కలిగి ఉన్న బ్యాంకు 45 సంవత్సరాలుగా హిల్ కాలనీ లో శాఖను నిర్వహిస్తుందని ఈ శాఖలో ఎంతోమంది రైతులు,ఉద్యోగులు,పెన్షన్ దారులు,సాగర్ పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు, వ్యాపారస్తులకు సంబంధించి వేల ఖాతాలు ఉన్నాయని ఎంతోమంది ఖాతాదారులు బంగారు ఆభరణాల లోన్లు,లాకర్ లు,ఫిక్స్ డ్ డిపాజిట్లు,కలిగి ఉన్నారని ఇంత పెద్ద మొత్తములో వ్యాపారం సాగిస్తున్న కెనరా బ్యాంకు బ్రాంచ్ ని వేరే ప్రాంతానికి తరలించడం సబబు కాదని అందుకు నిరసనగా నేడు అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నాని చేపడుతున్నట్లు అఖిలపక్ష నాయకులు తెలిపారు ఇక్కడి శాఖను వేరే చోటుకు తరలించి,వృద్ధులను,పెన్షన్ దారులను,ఖాతాదారులను ఇబ్బందులకు గురి చేయవద్దని వారన్నారు.



# ఘనంగా ఎరుకల హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం



**వలిగొండ ఆగస్టు 3 ప్రజా జ్యోతి ప్రతినిధి**

మండల కేంద్రంలో ఆదివారం ఎరుకుల ఎరుకల హక్కుల పోరాట సమితి 29 ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరుకల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షుడు ఉండాడి ఆంజనేయులు జెండా ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరుకల హక్కుల సాధన కోసం ఆదివారం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే సమావేశానికి అధిక సంఖ్యలో తరలి వెళ్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి బొలుగులు నరసింహ, ఉండాడి కృష్ణ, పత్యపు లక్ష్మయ్య, నరసింహ, కుమార్, శ్రీను, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక జీవితాన్ని అలవర్చుకోవాలి



## -హుజూర్ నగర్ సిఐ చరమందరాజు

**హుజూర్ నగర్ ఆగస్టు 03 (ప్రజా జ్యోతి)**

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక జీవితాన్ని అలవర్చుకోవాలని హుజూర్ నగర్ సిఐ చరమందరాజు అన్నారు. పట్టణం లోని వాసవి భవన్ నందు ఇస్కాన్ వారి అధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత ఆదివారపు సస్సంగాల కార్యక్రమంలో సీఐ చరమంద రాజు పాల్గొని మాట్లాడారు భక్తి జ్ఞానంతో కూడిన కర్మ చేస్తూ భవ బంధాల నుండి విముక్తి పొందవచ్చునని ఆధ్యాత్మిక జీవితాన్ని శ్రద్ధగా తీసుకొని సమాజంలో జరిగే నేరాలను అరికట్టడంలో అందరూ సాయం చేయాలని కోరారు. ఈ సందర్భంగా సి ఐ కు ఇస్కాన్ సభ్యులు పూల మలవేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఇస్కాన్ గురువులు మాట్లాడుతూ పట్టణంలో శ్రీకృష్ణుని దేవాలయం నిర్మించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఇస్కాన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడులో సాగునీటి ప్రాజెక్టుల కోసం సిపిఎం పోరాడుతుంది

**రాచకొండ లిఫ్ట్ మంజూరు చేసే వరకు ఉద్యమాలు చేస్తాం**

**చర్లగూడెం ప్రాజెక్టు పూర్తయ్యేవరకు సిపిఎం విశ్రమించదు**

**ఓట్ల కోసమే ప్రభుత్వాలు ప్రాజెక్టుల వద్ద అరకొర పనులు**

**దశాబ్దాలు గడిచినా మునుగోడుకు సాగునీరు రాలేదు**

**సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కార్యవర్గ సభ్యుడు గుంటోజు శ్రీనివాసచారి, మండల కార్యదర్శి యాదిరెడ్డి ల విమర్శ**





**సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 03, (ప్రజాజ్యోతి) :**

ఫ్లోరిన్ పీడిత ప్రాంతంగా మారి సాగునీరు లేక దశాబ్దాలుగా వెనుకబడిపోయిన మునుగోడు ప్రాంతంలో డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పూర్తి చేసే వరకు సిపిఎం పార్టీ పోరాటాలు చేస్తుందని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం పార్టీ కార్యవర్గ సభ్యుడు గుంటోజు శ్రీనివాసా చారి, మండల కార్యదర్శి దోడ యాదిరెడ్డి లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రజాజ్యోతి పత్రికలో ఆదివారం ప్రచురితమైన "మునుగోడు ప్రజల సాగునీటి కోరిక తీరేనా" కథనానికి శ్రీనివాసాచారి, యాదిరెడ్డి లు స్పందించారు. దేశ స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి నేటి వరకు మునుగోడు నియోజకవర్గం లో సాగునీటి ప్రాజెక్టులను ఏ ప్రభుత్వాలు పూర్తి చేయలేదని ఆరోపించారు. ఎన్నికలు వచ్చినప్పుడు తప్ప ప్రభుత్వాలకు సాగునీటి ప్రాజెక్టులపై ధ్యాస ఉండదని విమర్శించారు. ప్రతి ఎన్నికల సమయంలో ప్రజలను మభ్యపెట్టడానికి అరకొర నిధులు కేటాయిస్తూ చేతులు దులుపుకుంటున్నారని ధ్వజమెత్తారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు నిర్మిస్తామని ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వాలు ప్రజలను మభ్య పెడుతున్నారన్నారు. కమ్యూనిస్టు పార్టీలు చేసిన పోరాటాలకు గత పది సంవత్సరాల క్రితం అప్పటి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేశారు తప్ప నిధులు కేటాయించలేదని ఆరోపించారు. అరకొర నిధులతో అక్కడక్కడ పనులు చేస్తున్నారని తెలిపారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ లో భాగ ంగానే చర్లగూడెం ప్రాజెక్టు నిర్మిస్తున్నారని తెలిపారు. పదేళ్లు గడిచిన ఆ ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగుతున్నాయని శ్రీనివాస చారి విమర్శించారు. ఇక్కడ రిజర్వాయర్ పనులు జరుగుతున్న నీటిని తరలించే డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ మంజూరు కాలేదని దానికి సంబంధించిన కాలువలు భూసేకరణ ఇతర పనులు అనేకం మంజూరు చేయకుండా ప్రభుత్వాలు నాన్పుతున్నాయని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం కనీసం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన నీటిని కూడా కేటాయించలేకపోయిందని ఆరోపించారు.

## రాచకొండ లిఫ్ట్ వస్తేనే రెండు మండలాలకు సాగునీరు

చర్లగూడెం ప్రాజెక్టు పనులతో పాటు రాచకొండ లిఫ్టులు మంజూరు చేసి సమాంతరంగా పనులు చేపట్టాలని శ్రీనివాసచారి, యాదిరెడ్డి లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాచకొండ లిఫ్టు ప్రాజెక్టు మంజూరు అయితేనే సంస్థాన్ నారాయణపురం, చౌటుప్పల్ మండలాలకు సాగు తాగునీరు లభిస్తుందని సూచించారు. దీనికోసం ఇప్పటికే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించామన్నారు. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టులు పూర్తి చేయడానికి సిపిఎం పార్టీ మరిన్ని సాగునీటి ఉద్యమాలు నిర్మిస్తామని శ్రీనివాసాచారి, యాదిరెడ్డి లు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# సిందూర్, మహదేవ్ ఆపరేషన్‌లు చరిత్ర సృష్టించాయి

**మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు**

**హైదరాబాద్:**

భారతదేశం సంస్కృతి, సంప్రదాయాలకు నిలయమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. భారతదేశం ఏ దేశం మీద కావాలని దాడి చేయదని.. ఆత్మరక్షణ కోసం మాత్రమే దాడి చేస్తుందని చెప్పుకొచ్చారు. ఇవాళ(ఆదివారం) గచ్చిబౌలిలో సెల్యూటింగ్ అవర్ హీరోస్ కార్యక్రమం నిర్వహించారు. వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అకాడమీషియన్స్ ఆధ్వర్యంలో సెల్యూటింగ్ అవర్ హీరోస్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డీఆర్డీవో చైర్మన్ సతీష్‌రెడ్డి, పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడారు. పెహల్గాం దాడుల్లో అమరులైన వీరులను స్మరిస్తూ వాయిస్ ఆఫ్ హైదరాబాద్ అకాడమీషియన్స్ కార్యక్రమం నిర్వహించడం మంచి పరిణామమని కొనియాడారు వెంకయ్య నాయుడు. ఈ కార్యక్రమానికి వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని వెంకయ్య నాయుడు తెలిపారు. కులాన్ని, మతాన్ని, భాషను, వర్గాన్ని ఉపయోగించి కొన్ని సంస్థలు గొడవలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. నీరు, నింగి, నేల ప్రతి దానికి శక్తి ఉందని తెలిపారు. భారతదేశానికి పోరాడే శక్తి ఉందని.. భారత ప్రభుత్వం ఎప్పటికీ మన దేశ పౌరుల కోసం మాత్రమే పనిచేస్తోందని.. ఇతర దేశాల ఒత్తిడికి లొంగదని ఉద్ఘాటించారు. ఎవరి పని వాళ్లు చిత్తశుద్ధితో చేస్తే అదే దేశభక్తి అవుతుందని సూచించారు. సిందూర్, మహదేవ్ ఆపరేషన్లలో పాల్గొన్న త్రివిధ దళాలకు శుభాకాంక్షలు తెలిపారు. 22 నిమిషాల్లోనే లక్ష్యాన్ని ఛేదించడం, సిందూర్, మహదేవ్ ఆపరేషన్‌లని ముగించడం అద్భుతమని ప్రశంసించారు. ఏబీఆర్ఎస్ఎం అనేది ఒక టీచర్స్ యూనియన్ అని... అయినప్పటికీ ఈ సంస్థ దేశభక్తి కోసం కృషి చేయడం అభినందనీయమని కీర్తించారు. ఆపరేషన్ సిందూర్ కొత్త చరిత్రను సృష్టించిందని ఉద్ఘాటించారు. పెహల్గాంకు బదులుగా భారతసైన్యం ఆపరేషన్ మహదేవ్ చేపట్టి పెహల్గాం ఉగ్రవాదులను మట్టుపెట్టారని పేర్కొన్నారు వెంకయ్య నాయుడు. ఆపరేషన్ సిందూర్ కేవలం పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడి చేయడం కాదని వెంకయ్య నాయుడు వెల్లడించారు. సాధారణ పౌరులకు ప్రమాదం లేకుండా ఆపరేషన్ చేపట్టడం త్రివి ధ దళాల ప్రతిభకు నిదర్శనంగా చెప్పొచ్చని వ్యాఖ్యానించారు. ఆపరే షన్ సిందూర్‌కు చాలా దేశాలు ఇండియాకు మద్దతిచ్చాయని చెప్పుకొచ్చారు. మూడు దేశాలు మాత్రమే ఆపరేషన్ సిందూర్‌ను వ్యతిరేకించాయని తెలిపారు. పాకిస్థాన్ చేసే ఎదురు దాడులను భారత త్రివిధ దళాలు సమర్థవంతంగా తిప్పికొట్టాయని ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్ ఆత్మ నిర్భర్ భారత్ ప్రాజెక్ట్‌కు ఆదర్శంగా నిలిచిందని వెంకయ్యనాయుడు పేర్కొన్నారు.